ప్రచురణార్హమైన

భారతదేశపు సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికార పరిధి
సివిల్ అప్పీలు సంఖ్య: 7843/2009

బోర్డు ఆఫ్ ట్రస్టీ యొక్క సభాధ్యక్షుడు, ...... **అప్పీలుదారు (లు)**
శ్రీ రామ మందిరం, జగిత్యాల,
కరీంనగర్ జిల్లా, ఏ.పి.

**మరియు**

ఎస్. రాజ్యలక్ష్మి(లేట్) మరియు ఇతరులు ....... **ప్రతివాదు(లు)**

<u>తీర్పు</u>

<u>శ్రీ ఎన్.వి,రమణ న్యాయమూర్తి</u>

1. ఉన్నత న్యాయస్థానం , హైదరాబాద్ వారిచే నవంబర్ 18వ తారీఖు 2006 సంవత్సరంలో అప్పీలు సూటు సంఖ్య 1964/1993లో జారీ చేయబడిన తీర్పును వ్యతిరేకిస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది. ఆ అప్పీలు సూటులో క్రింది కోర్టు వారు ఓ.యస్. సంఖ్య 69/1987లో ఇచ్చిన ఉత్తర్వులను ఉన్నత నాయస్థానం హైదరాబాద్ వారు రద్దు చేసి , ప్రతివాదులు/వాదులు పక్షముగా ఉత్తర్వులు జారీ చేసిరి.

2. ప్రస్తుత వ్యాజ్యమును పరిష్కరించుటకు వాస్తవ విషయములు సంక్షిప్తముగా అన్వయించవలెను. దీనిలో అసలు వాది నె o.1 (ప్రీడెసిస్సోరీన్ ఇంటరెస్ట్ ఆఫ్ ప్రతివాదులు 1 నుండి 6) మరియు అసలు వాది నె o.2 (ప్రతివాది నెం.7) ప్రతివాదులపై వాది మరియు ప్రతివాదులు నె o. 8,9 మరియు 10 డిక్లరేషను సూటును దాఖలు చేసిరి. వారి వాదన ఏమనగా , సూట్ షెడ్యూల్ 'ఏ' ఇంటి నెంబర్ 5-6-69 (పాత) 6-1-7 (పాత) కొత్తగా మార్చబడిన నెంబర్లు 6-1 -81 మరియు

6-1-81/1, బ్రహ్మిణివాడి , జగిత్యాలలో గల ఆస్తికి వారే స్వంతదారులని డిక్లరేషన్ సూటును దాఖలు చేసిరి. 'బి' ఆస్తులు అసలు లేనే లేవు. మరియు అట్టి ఆస్తులు దేవాలయమునకు సంబంధించినవి కావు. చివరగా , వారి యొక్క ఆస్తులను శాంతి యుతముగా అనుభవించే లాగా ప్రతివాదులు జోక్యము చేసుకొనకుండా పర్మినెంట్ ఇన్ జంక్షన్ ఉత్తర్వులను జారీ చేసి తత్ఫలితమైన ఉపశమనమును కలుగ చేయవలెనని కోర్టు వారిని కోరిరి.

3. ప్రతివాదులు/వాదులు షెడ్యూల్ 'ఏ' ఆస్తికి వారే హక్కుదారులనియు వారి పూర్వీకుల నుండి అదే ఇంటిలో నివసించు చున్నారనియు వాదించిరి. అందుచేత ఆ ఇల్లు వారి పేరిట రికార్డులలో నమోదు కాబడినది. మరియు పురపాలక సంఘం పన్నులు కూడా వారే చెల్లించు చున్నారు. ఇట్టి కేసులో ప్రస్తావించిన ఆస్తికి ఉత్తరం వైపు ఇంటి నె o.5-6- 70 (పాత) మరియు 6-1-8 (పాత) మరియు కొత్తగా ఇవ్వబడిన ఇంటి నె o.6-18-2. అయితే అది ఒక రామ మందిరము. అది దేవాదాయ శాఖ వారి ఆస్తిగా పేర్కొనిరి. దేవాలయమునకు గల తూర్పు మరియు దక్షిణము వైపు సరిహద్దులు వాదుల యొక్క ఇంటి హద్దులని వాది నె o.1 తెలిపెను. మరియు పురపాలక సంఘము వారు ఇంటి పై కప్పు పునర్నిర్మాణము కొరకు వాదులకు 14.10.1977న ఇచ్చిన అనుమతి గూర్చి కోర్టు దృష్టికి తీసుకొని వచ్చిరి. కావున అసలైన వాది నెం.1 మరియు వాది నెం.2 షెడ్యూల్ 'ఎ' ఆస్తిని తేది. 27.6.1983 న మౌఖిక విభజన చేసుకొనిరి.

4. ప్రస్తుత అప్పీలు యొక్క కారణ క్రియ ఈ విధముగా ప్రారంభమైనది. ప్రతివాది నెం.9 ( ప్రతివాది నెం.2 డిప్యూటీ కమీషనర్ దేవాదాయ శాఖ ) ఓ.ఏ.నె o. 70/1985 లో తేది. 24.10.1986న ఏక పక్ష ఉత్తర్వులను జారీ చేస్తూ , షెడ్యూల్ 'ఎ' ఇల్లు మరియు షెడ్యూల్ 'బి' లో గల చరాస్తులు రామమందిర్, జగిత్యాల వారికి చెందునని తీర్మానించిరి. దానిని వ్యతిరేకించుచూ నిరోధి ంచుటకు ఏ.పి. చారిటబుల్ మరియు హిందూ మత సంస్థలు మరియు దేవాదాయ చట్టం , 1966 (చట్టముగా చెప్పబడిన) లోని సెక్షన్ 93(2) ప్రకారం వాది (ప్రతివాది నె o.4, సభాధ్యక్షుడు , బోర్డు ఆఫ్ ట్రస్టీ శ్రీ

రామమందిర్) జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ ఎం.పి.నె ం. 173/1987 కేసు వేసిరి. దానిలో సూట్ షెడ్యూల్ 'ఎ' మరియు షెడ్యూల్ "బి" ఆస్తులు ప్రక్కనే గల రామమందిరం , మిగిలిన ఆస్తులు వారి స్వాధీనం చేయవలెనని కోరిరి.

5. ప్రతివాదులు/వాదులు , వారు షెడ్యూల్ 'ఎ' మరియు 'బి' ఆస్తులు అనుభవించు చున్నప్పుడు ప్రత్యర్థుల ఆకస్మిక జోక్యం కలుగ చేసుకొందురనెడి భయముతో ఓ.ఎస్. 69/1987లో దావాను డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు పర్మినెంట్ ఇన్ జంక్షన్ కొరకు దాఖలు చేసిరి.

6. వాది (ప్రతివాది నె ం.4) ఈ కేసును అనేక కారణాలపై విభేదించెను. వాదుల యొక్క పూర్వీకులు రామ మందిరంలో అన్న సత్రమును నడిపెడి వారని వాది (ప్రతివాది నె ం.4) ఒప్పుకొనినప్పటికి , అతను వాదుల యొక్క పూర్వీకులు సూట్ షెడ్యూల్ 'ఎ' ఇంటిని సుమారు 100 సంవత్సరంల క్రితం ఇంటి నెంబరు. 6-2-21 తో పాటుగా నిర్మించినారనే విషయమును రూఢిగా ఖండించెను. భక్తుల ద్వారా సేకరించిన విరాళములతో 'ఎ' ఇల్లు నిర్మింప బడినదని పెర్కొనెను. మరియు చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం డిప్యూటీ కమిషనరు దేవాదాయ శాఖ , హైదరాబాద్ (రెండవ ప్రతివాది ) వారి ఎదుట , వాది నె ం.1 రామ మందిరం దేవాదాయ శాఖ వారి ఆస్తి కాదని ఓ.ఏ.నె ం.2 లో డిక్లరేషన్ పిటిషన్ వేసినను డిప్యూటీ కమిషనర్ తేది. 26.12.1976 న అట్టి పిటిషను కొట్టి వేసెను. దేవాలయము ప్రజా సంస్థ అనియు అది దేవాదాయ పుస్తకములో వ్రాయబడి , నమోదు కాబడినదని తీర్మానించెను. వాది నెం.1 దానిని విభేదిస్తూ చట్టంలోని 78 సెక్షన్ ప్రకారం డిప్యూటీ కమిషనర్ గారు అంతకు ముందు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయవలసినదిగా ఓ.ఎస్.నె ం.134/1977 కేసును దాఖలు చేసెను. ఈ కేసు కూడా తేది. 19.8.1981 నాడు కొట్టి వేయబడినది. ఇప్పుడు చివరి దశకు చేరినది. ఏమైనను వాదులు పురోహితులు కావున వ్యాజ్యము విచారణలో ఉన్నప్పుడు షెడ్యూల్ ఆస్తులు వారి పేరిట అక్రమముగా మార్చుకొనిరి. వాది నె ం.1 పూజారి మరియు ఆలయ వ్యవహారకర్త కాబట్టి రామాలయము యొక్క ఆస్తుల జాబితా తయారీలో అసిస్టెంట్ కమిషనరు దేవాదాయ విభాగము (ప్రతివాది ) వారి సమక్షంలో తప్పుడు వివరణలు ఇచ్చినాడు. తన పేరు చట్ట విరుద్ధంగా నమోదు

చేయించుకున్నాడు. మరియు వాది నె o.1 యుక్తితో చాలా పత్రములు అనగా ఇంటిపై కప్పు పునర్నిర్మాణము కొరకు పురపాలక సంఘం వారిచ్చినట్లుగా అనుమతి పత్రము పుట్టించెను. వాది నెం.1 పూజారి మరియు ఆలయ సంరక్షకుని హోదాలో మాత్రమే , అతని ఆధ్వరంలో మున్సిపల్ రికార్డులలో మార్పులు , చేర్పులు జరిగినవి. అంతేగానీ , వాది నె o.1 సొంతదారు హోదాలో జరగలేదు. మరియు వాది ఈ విధముగా పేర్కొనెను. 'బి' షెడ్యూల్ ఆస్తులు ఉన్నవనియు , అవి వాది నెం.1 యొక్క ఆధీనములోనే ఉన్నవనియు అట్టి విషయమును వాదినె o.1 కప్పిపుచ్చినాడని తెలిపెను. చివరగా, వాదులు చట్టంలో అందుబాటులో గల అన్ని సాధనములను ఉపయోగించుకొని కూడా , వ్యాజ్యమును పొడిగించుటకు మాత్రమే ఈ దావాను వేసిరి కాబట్టి ఈ దావా కొట్టి వేయతగినదని అని పేర్కొనెను.

7. ట్రయల్ కోర్టు వారు ఫిర్యాదీలు పైన పేర్కొన్న విషయములను ప్రస్తుత దావాలోని వివాదాంశములను పరిగణలోనికి తీసుకొని ఈ క్రింది అంశములను రూపొందించెను.

1. వాదులు ఈ కేసులోని ఆస్తులకు హక్కు దారులని నిర్ధారించుటకు అర్హులేనా ? ఈ కేసులో చెప్పబడిన ఆస్తులు వారికి చెందినవేనా? షెడ్యూల్ 'బి' ఆస్తి లేనే లేదా? మరియు అట్టి ఆస్తులు రామ మందిరమునకు చెందిన ఆస్తులు కావా?

2. వాదులు (పర్మినెంట్ ఇంజంక్షన్ ఆర్డర్) ఉత్తర్వులు పొందుటకు అర్హులేనా?

3. ఈ దావా 'రెస్ జుడికేటా' పరిధిలోకి వస్తుందా?

4. కోర్టు రుసుము సరిగానే కట్టితిరా ?

5. కోరిన ఉపశమనము ఏమిటి ?

8. మౌఖిక మరియు వ్రాత పూర్వక రికార్డులు , రుజువులు పరిశీలించిన తరువాత ప్రతివాదులు/వాదులు దాఖలు చేసిన వ్యాజ్యమును కొట్టివేసిరి. ఈ తక్షణ దావా 'రెస్ జుడికేటా'

పరిధిలోనికి రాదని ట్రయల్ కోర్ట్ అభిప్రాయపడినది. ఎందువలన అనగా , ముందు కేసు నె ంబరు ఓ.ఎస్.134/1977 దోష భరితమైనదిగా , ఎంచి , కొట్టి వేసిరి. ఏమైనను , ప్రతివాదులు /వాదులు వారి స్వామ్యం మరియు హక్కుకు గల ఆధారమును రుజువు చేయలేక పోవుటచే , వారు పర్మినెంట్ ఇన్ జక్షన్ ఉత్తర్వులకు అర్హులు కారు.

9. పైన పేర్కొన్న రద్దు చేయబడిన దావా వలన నిరాశకు లోనైన ప్రతివాదులు / వాదులు ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు నెం.1964/1963 దాఖలు చేసిరి. ట్రయల్ కోర్టు వాస్తవ సంగతులను చట్ట రీత్యా సరియైన విధముగా పరిగణించకుండా ఉత్తర్వులను జారీ చేసినదని ఉన్నత న్యాయస్థానము అభిప్రాయ పడినది. అందువలన ప్రతివాదులు /వాదులు దాఖలు చేసిన వ్రాత పూర్వక , మరియు మౌఖిక రుజువులు , ఆధార పత్రములను స్వీకరించి 18-11-2006 నాడు వారికి అనుకూలముగా తీర్పునిచ్చిరి. ఈ దావాలో ఆరోపించబడిన ఆస్తులు దేవాదాయ పుస్తకంలో వ్రాయ బడలేదని ఉన్నత న్యాయస్థానం పరిశీలి ంచినది. మరియు వాదులు వివాదాస్పద ఆస్తులకు వారి పెరిట పన్నులు వారే కట్టు చున్నారు. కాబట్టి ప్రతివాదులు యోగ్యతా పత్రము (సర్టిఫికేట్ ) ముసుగులో ఈ దావాలో ప్రస్తావించిన ఆవరణను హక్కుగా పొందలేరు. పైన పేర్కొన్న ఉత్తర్వులు అనగా ఉన్నత న్యాయస్థానం వారు జారీ చేసినవి ప్రతివాదులు / వాదులకు అనుకూలముగా వచ్చినవి కావున పైన పేర్కొన్న డిక్రీ మూలముగా బాధితుడైన వాది ( ప్రతివాది నెం.4 ) ప్రస్తుత అప్పీలు దాఖలు వేసెను.

10. ఇరుపక్షాలవారి నిపుణులైన న్యాయవాదుల వాదనలు విన్నాము.

11. వాది (ప్రతివాది నె ం.4) తరపు న్యాయవాది తన వాదనను ఈ క్రింద విధముగా నొక్కి చెప్పెను. కేవలము దేవాదాయ శాఖ వారు నిర్వహించుచున్న పుస్తకంలో వ్రాయబడిన సరిహద్దులు చూచి , దాని పైనే ఆధారపడి , ప్రతివాదులు /వాదులుకు, అనుకూలమైన డిక్రీని చాలా తప్పుగా జారీ చేసిరి. వాది నెంబర్.1 రికార్డులో తనను తాను ఆస్తుల స్వంత దారునిగా త్రిప్పి వ్రాసుకొనెను . నిజానికి అతడు ఒక పూజారి మరియు ఆలయ సంరక్షకుడు మాత్రమే, డిప్యూటీ కమీషనరు ఓ.ఎ.నెం.70/1985 దావాలో జారీ చేసిన యోగ్యతా పత్రము నాణ్యమైనది కావున ఇప్పటికీ చెల్లును , అందువలన ప్రతివాదులను

షెడ్యూల్ 'ఎ' ఆస్తులు మరియు 'బి' ఆస్తులు స్వాధీన పరచమని వారిని తరిమి వేసే ఉత్తర్వులు పొందవలెనని వాదులు వేసిన వ్యాజ్యం చెల్లనెరదని వాది (ప్రతివాది నెం.4) యొక్క న్యాయవాది తన వాదనను ముగించెను.

12. దీనికి భిన్నముగా వాదులు/ప్రతివాదులు తరపు న్యాయవాది తన వాదనను ఇలా పేర్కొనెను. ఈ కేసులోని వివాదాంశ ఆస్తి ఎన్నడు దేవాదాయ శాఖ వారి ఆస్తిగా నమోదు కాలేదు. మరో వైపు, ఈ ఆస్తి వాదుల యొక్క పూర్వీకుల పేరిట ఎన్నడో నమోదు కాబడినది. అందువలన అది వాదుల పేరిట ప్రాప్తించును. ఇంటి పై కప్పు పునర్నిర్మాణం కొరకు పురపాలక సంఘ ం వారిచ్చిన అనుమతి పత్రం వారి పక్షముగా' ఈ వాదనను బలపర్చుతుంది. కావున వ్రాత పూర్వక , మరియు మౌఖిక రుజువులు , రికార్డులపై ఆధారపడి ఉన్నత న్యాయస్థానము వారు వాదుల/ప్రతివాదులకు అనుకూలమైన డిక్రీ జారీ చేయుట సమంజసమైనదే.

13. మొత్తం మీద ఇరుపక్షలవారు దాఖలు పరిచిన కొన్ని కీలకమైన రుజువులు ఆధారములను పరిశీలించుట చాలా అవసరము.

14. ఈ దావాలోని ఆస్తులు ఆర్బిట్రేషన్ అవార్డ్ తేదీ.21-12-1914 ప్రకారం 1914 వ సంవత్సరంలో విభజించినారని రుజువు చేయుటకు పి.డబ్లియు. 3 (పురోహితుడు)ను వాదులు ప్రశ్నించిరి. కానీ ఈ వ్రాత పత్రం దీనికి ముందు వేసిన వ్యాజ్యంలో రికార్డు చేయబడలేదు. దానికి విరుద్ధంగా ముందు వేసిన వ్యాజ్యంలో నెంబరు. ఓ.ఎ.2/1973 లో వాది నె ం.1 ఈ విధముగా తెలిపాడు. వివాదాస్పద ఆస్తి మందిరము కాదు. ఆది ఒక ఇల్లు మరియు అట్టి ఇల్లు తన తండ్రి అవసరమైన అనుమతిని తాహశీల్దారు నుండి తీసుకొని కట్టినాడని చెప్పెను. పైన చెప్పిన వైరుధ్యము సాక్షి యొక్క విశ్వసనీయతను అనుమానించుటకు ఆస్కారం కలుగ చేయుచున్నది. వివాదాస్పద ఇల్లు మరియు దేవాలయ నిర్మాణం 1927లో జరిగినదన్న సంగతి , 1914లో జరిగిన ఆర్బిట్రేషన్ ఒప్పందము ప్రకారం ఆస్తుల విభజన జరిగిదన్న సంగతి పరస్పర విరుద్ధముగా నున్నవి.

15. ఒకానొక సమయంలో రామ మందిరము ట్రస్ట్ యొక్క కార్యకలాపములు నిర్వహించుటకు తగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన డి.డబ్లియు .2 సహితము 'ఎ' షెడ్యూల్ ఆస్తి దేవాదాయ ఆస్తిలో భాగమేనని చెప్పెను.

16. డి.డబ్లియు .3 మరి కాస్త వివరిస్తూ యాత్రికులకు , పూజారులకు 'ఏ' షెడ్యూల్ ఆస్తి సత్రముగా ఉపయోగపడేదని, అచ్చటనే అన్న సంతర్పణ కొరకు వంటలు చేసేవారని తెలిపేను. ఆలయ పూజారులు కనుక వారు స్వంతదారులుగా రికార్డులలో రాయించుకొన్నారు.

17. వాదులు వారి హక్కును నిరూపించుకొనుటకు వ్రాతాపూర్వక ఆధారపత్రములు అనగా పురపాలక సంఘము వారి అనుమతి పత్రం , ఆస్తి పన్ను కాగితములు , పన్ను రశీదులు మరియు దేవాదాయ శాఖ వారి రామ మందిరమునకు సంబంధి ంచిన పుస్తకంలోని నకలును దాఖలు పరిచిరి. ప్రతివాదులు/వాదులు ఆస్తిలో వారి భాగస్వామ్యమును , హక్కును నిరూపించు కొనుటకు పురపాలక సంఘము వారు ఇచ్చిన అనుమతి పత్రములపై మరియు పన్ను రశీదులపై ఆధారపడిరి. కానీ , పైన పేర్కొన్న పత్రములు ఆస్తి వారి స్వాధీనంలో ఉన్నదని తెలియ చేయును తప్ప అతను స్వంత దారుడని నిర్ధారణ చేయలేవు. మరియు ప్రతివాదులు/వాదులు దేవాదాయ శాఖ వారు నిర్వహించుచున్న పుస్తకము పై పూర్తిగా ఆధారపడిరి. ఏలననగా, ఆ పుస్తకంలో ఆలయ సరిహద్దులు వివరించబడినవి. ఎట్టి పరిస్థితిలోను ఈ వివాదాస్పద ఆవరణలో తన హక్కును నిరూపించు కొనుటకు ఈ పత్రం ఒక్కటే సరిపోదు. ఎందుకంటే అది దేవాలయము యొక్క ఖచ్చితమైన సరిహద్దులు మాత్రమే తెలియచేయును.

18. దీనికి భిన్నంగా వాది/ప్రతివాది నె. ం.4 ఓ.ఏ.నె ం.2/1973లో తేదీ26-12-1976 నాడు డిప్యూటీ కమీషనరు మొదట జారీ చేసిన ఉత్తర్వును దాఖలు చేసెను. ఓ.ఏ.నెం.2/1973 వ్యాజ్యము కూడా ఇదే ఆస్తికి సబంధించినదని. దీనిలో వివాదాస్పద ఆస్తి ఆలయమునకు సంబంధించిన దనియు, వాది నె ం.1 అచ్చటనే నివసించుచూ తన విధులు నిర్వర్తించూ చున్నాడనియు నిశ్చయంగా

తీర్మానించిరి. పూర్వపు ఉత్తర్వులో కూడా వివాదాస్పద ఆస్తి మొదటి నుండి వాదుల యొక్క పూర్వీకులకు ఇనాముగా ఇవ్వబడినదనియు , పూజా కార్యముల కొరకు , బ్రాహ్మణుల పోషణ కొరకు ఇవ్వబడినదని తెలిపిరి. పైన పేర్కొన్న ఉత్తర్వులో వాది ఆలయములో గల విగ్రహములను తొలగించి , తన వ్యక్తిగత అవసరముల కొరకు వాడుకొన్నాడని తెలిపిరి. వాది నె ం.1 ఓ.ఎ.నెం.2/1973లో గల ఉత్తర్వుల వలన నిరాశతో చీఫ్ జడ్జ్, సిటీ సివిల్ కోర్టులో ఓ.ఎస్.నెం. 134/77 ను దాఖలు చేయగా, అది దోషభరిత ( వ్యాజ్యముగా 19-8-1981నాడు కొట్టివేసిరి. అది ఇప్పుడు ముగింపు దశకు చేరినది. కాబట్టి ఓ.ఎస్.నె ం.134/77లో వలె ప్రస్తుత కేసు కూడా అదే ఆస్తి కొరకై హక్కును కోరుచున్నందున, కాలాతీత (టైమ్ బార్) కేసుగా కొట్టివేసిరి. వాదులు , వారి పూర్వీకులు రామ మందిర పూజారులుగా వ్యవ హరిస్తున్న ందున, దేవాదాయ శాఖ వారు రామ మందిర హద్దులు ఏర్పరుచుటలో ఈ వివాదాస్పద ఆస్తికి ఆనుకోని ఉన్న ఆవరణగా గుర్తి ంచిరని డిఫెన్స్ న్యాయవాది వాదించెను. పైన పేరుకొన్న సంగతులు , పరిస్థితుల దృష్ట్యా, వాది (ప్రతివాదినె ం.4) యొక్క వ్యాజ్యమును ఎదిరించి నిలబడుటకు వాదులు ఎటువంటి సాక్ష్యాధారములను దాఖలు చేయలేకపోయారు.

19. చట్టంలో రూఢిగా పొందుపరిచినట్లుగా , తగాదా ఆస్తికి తానే స్వంత దారుడని రుజువు చేసుకొనే భాద్యత వాది పైనే ఉండును.(కార్పోరేషన్ ఆఫ్ సిటి ఆఫ్ బెంగళూరు వర్సెస్ జులేఖాబి మరియు ఇతరులు (2008) 11 ఎస్.ఎస్.సి 306 చూడుము) ఈ కోర్టు పరిమళ్ వర్సెస్ వీణ (2011) 3 ఎస్.ఎస్.సి, 545 లో ఈ క్రింది విధముగా తీర్పు నిచ్చిరి.

19. ఎవిడెన్స్ చట్టంలోని సెక్షన్ 101 లోని నిబంధనల ప్రకారం , ఏ వ్యక్తి ఒక ఆస్తి మీద తన హక్కును ప్రకటించాలను కుంటాడో, అట్టి వ్యక్తి ఆ హక్కును నిరూపించుకొనే భాద్యతను వహించాలి. అంతేగానీ తన ప్రత్యర్థికి ఆ భాద్యత లేదు. వాస్తవానికి, తన ప్రత్యర్థి చేసిన నేరారోపణను నిజం కాదని నిరూపించే భాద్యత తన మీదనే ఉంటుంది. సెక్షన్ 103 లో ఇట్లు పొందుపరిచిరి. ఒక ప్రత్యేకమైన

విషయ నిర్ధారణ తన తరపున కోర్టుకు అవసరమైనప్పుడు, తను మాత్రమే దానిని నిరూపించే భాద్యతను వహించవలెను. అట్టి భాద్యత వేరే వ్యక్తి కూడా వహించవలెనని ఒక ప్రత్యేక చట్టము అమలు చేస్తే తప్ప, తానే వ్యక్తిగత బాధ్యత వహించాలి. సెక్షన్ 103 , సెక్షన్ 101 లోని సాధారణ నిబ ంధనను విస్తరించుచూ, ఎవరైతే వాస్తవ సంగతులను స్టిరముగా , స్పష్టముగా ప్రకటించుకుంటారో , అట్టి వ్యక్తి పైనే నిజ నిర్ధారణ చేసే భాద్యత ఉండును.

(నొక్కి చెప్పబడినది)

20. ప్రస్తుత దావాలో , ప్రతివాదులు/వాదులు అవసరమైన రాతపూర్వక మరియు మౌఖిక రుజువులు, ఆధారములు చూపించి , వారి హక్కును నిరూపించు కొనలేకపోవుట వలన , నిజ నిర్ధారణ చేయుటలో సఫలము కాలేకపోయారు. కానీ , పైన పేర్కొన్న రుజువులు , ఆధారములతో సహా అన్నీ దాఖలు చేసి , తన హక్కును పొందదానికి అర్హత కలిగిన వాది/ప్రతివాది నె o.4 యొక్క వ్యాజ్యమును పరిశీలించకుండా, కేవలము దేవాదాయశాఖ వారిచే నిర్వహించ బదుచున్న పుస్తకములోని లిఖించబడిన ఆలయ సరిహద్దుల ఆధారముగానే , ఉన్నత న్యాయస్థానం ప్రతివాదులు / వాదులకు అనుకూలమైన తీర్పు నిచ్చెను. కేవలము తప్పుడు రుజువులు, సాక్ష్యములపై ఆధారపడి ఇచ్చిన తీర్పు గనుక, అట్టి తీర్పు చట్ట ప్రకారం చెల్లనేరదు.

21. పైన పేర్కొన్న పరిశీలనాత్మక అవగాహన దృష్ట్యా , ప్రతివాదులు/వాదులు వారి హక్కును ' నిరూపించుకొనుటకు సరైన రుజువులు , సాక్ష్యాదారములు చూపించ లేక పోయిననూ వారికి అనుకూలముగా తీర్పు నిచ్చిన ఉన్నత న్యాయస్థానం వారి ఉత్తర్వులను రద్దు చేయడమైనది.

22. అందును బట్టి , సబార్డినేట్ జడ్జ్ జగిత్యాల వారు ఓ .ఎస్. నె o, 69/1987 దావాలో ఇచ్చిన ఉత్తర్వులను సమర్ధించుచూ, అనుకూలమైన ఉత్తర్వులు జారీ చేయడమైనది. కోర్టు ఖర్చుల కొరకైన ఉత్తర్వులు ఏమి లేవు. దీనికి సంబంధి ంచిన అర్జీలు ఏమైనా ఉన్నచో , అవి కూడా దీనితో పాటు పరిష్కరించినట్లేనని తెలుపడమైనది.

....... (ఎన్.వి.రమణ)

న్యాయమూర్తి

........(మోహన్ ఎమ్.శంతనగౌడర్)

న్యాయమూర్తి

న్యూ ఢిల్లీ,

డిసెంబర్ 10,2018.

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.